# జమీన్‌దార్లకు పరిహార మివ్వవలసిన లేదు

(1—వ పేజీ కొనసా.)

లోగా జమీందారులకు చెందునట్లు శాశ్వత ఒడంబడిక ప్రకారం అప్పుడువున్న శిస్తు 75 లక్షలను ఏర్పాటు చేసుకున్నారు.

1802 తరువాత బంజరుమ సాగుకు నూతన నీటి వసతులను ఏర్పాటుచేసినందుకు నష్టపరిహారంగాని, నూతనపన్నులుగాని, యివ్వవలసివుండునని జమీందారులు వాదించవచ్చును. బంజరుల సాగుకు వారేమి ఖర్చుపెట్టలేదు. ఎప్పుడో కొలది చెరువులు ఏర్పాటుచేసివుండవచ్చును. వెనుకటి చెరువులు అనేకం పట్టాలకుయిచ్చి లేకుండా చేసినారు.

1802 తరువాత నూతనసాగు నూతనచెరువులకు పెట్టినమొత్తంఎంతో. వారు రుజువుచేయకున్న తరువాత అప్పటినుంచి చెరువులు మరమ్మతుచేయనందున రైతులకు ఎంతనష్టమో శాశ్వత ఒడంబడికెకు విరుద్ధముగా వసూలుచేయుచున్న విపరీత అధికపన్ను ఎంతయో లెఖ్ఖతేల్చి మొత్తంలు తేడాచూచి, ఎవరికి యివ్వవలసివున్న వారికి యివ్వవలయును.

## వెంటనే జరుగవలసినదేమి?

1935 సం॥ ఇండియా అక్టుననుసరించి భూమిశిస్తువిధానమును జమీందారీ విధానమును మార్చుటకు పూర్తిహక్కు రాష్ట్రప్రభుత్వమునకున్నది. అన్ని చట్టములు మారుచున్నను నలుబది సంవత్సరముల నుంచి అనుకూలముగమారక, మనలను పీడ్చుకతింటున్న చట్టము తక్షణం యీక్రింది సూత్రముల ననుసరించి మార్చుటకు మనం కోరవలెను.

1. జమీందారీల నన్నిటిని తక్షణం స్వాధీనం చేసుకొనుటకు.

2. శాశ్వత ఒడంబడికననుసరించి, శ్రీ ప్రకాశం కమిటీవారు సూచించిన విధానమున, చెరువుల మరమ్మతుకు నూటికి 10 వంతులు, వసూలు ఖర్చులు నూటికి 10 వంతులుపోను, పేష్కసుపోను, విల్వ విభరాదాయం షుమారు 10 లక్షలు జమీందారులకు సం॥ కిచ్చుటకును.

సభాప్రారంభకులు.



ఆచార్యరంగాగారు.

3. రైతులమీద దారుణమగు విధానముల ననుసరించి, యివ్వలేనంతశిస్తు వేసినందున యిప్పటికి విల్వయున్న, బకాయిలన్ని రద్దుచేయుటకును.

4. ఏగవర్నమెంటుగ్రామము ఏజమీందారీగ్రామమువకు దగ్గరవుండునో, ఆగ్రామం శిస్తు రేట్లకుమించిన శిస్తురేట్లు, రద్దుచేయుటకును. (మెచ్చుటవైన తక్కువరేట్లువున్న మార్చరాదు.)

5. జమీందారీ చెరువులన్ని స్పెషల్ యింజనీరింగు డిపార్టుమెంటుచేత, ఎస్టిమెట్లు తయారుచేయించి, సంవత్సరంలోగా మరమ్మతులు చేయుటకును.

తక్షణం సవరణచట్టం చేయవలెను.

## జమీందారీ చెరువులు.

కట్టలు తెగిపోయియో, కట్టలు మట్టికారిపోయి భూమికంటుకొనియో అలుగులు కట్టించకనో, నీరు నిలవని చెరువులె. జమీందారీలలో యెచ్చటచూచిన కనుపడును. కొన్ని చెరువులు మరమ్మతుచేయక, నీటి మునక ప్రదేశములు పట్టాలకుయిచ్చి చెరువులే లేకుండ చేసినారు.

100 ఎకరములు సాగుచేసిన నీరుపరిపోవు చెరువు క్రింద, 300 ల యెకరములుకూడ నీటివన్నుకు ఆకరి సాగుకు అనుమతియిచ్చి ఆయకట్టులో చేర్చినారు. ఇందువలన ప్రతిచెరువు మూడు నాలుగుసార్లు నిండినగాని పండదు. ప్రకృతిలో సాధారణముగ రెండుసారులు నిండుట అరుదైనప్పుడు, మూడు, నాలుగుసారులు నిండుట అసంభవము. అందువలన యేదో సంవత్సరమంతా వర్షములుపడ్డ సంవత్సరము తప్ప ప్రతిసంవత్సరం పంటలు ఎండిపోవుచున్నవి.

ఇప్పటికిజరిగిన చట్టసవరణలుగాని ప్రయత్నములుగాని బలవంతులగు జమీందారుల ప్రయత్నము వలన చెరువుమరమ్మతులకు ఏమివుపయోగించలేదు.

## ఇనాం రైతులు.

జమీందారులకే భూమిహక్కు (కుడిపరం) లేకపోతే, వారివలన యినాంపొందిన యినాందారులకు భూమిహక్కు ఎచ్చటినుండివచ్చునో తెలియుటలేదు. ఇనాందారుల వలుకుబడివలన మద్రాసుమంత్రివర్గము దృష్టి ఈవిషయములో వేరు భిన్నముగవున్నట్లు తెలియుచున్నది. కేవలము వ్యవసాయము చేయుచున్న ఇనాందారులకు, భూమిహక్కు వదలినను, ఇతరులకు పేర్కముచేయుటకు భూమినియిచ్చుచున్న ఇనాందారులకు, అక్రమముగ భూస్వామ్యహక్కు వదలరాదు.

అటువంటి ప్రదేశములలో, మేలువారం హక్కుమాత్రమే యినాందారులదని హాంసాయి రైత్వారీ గ్రామముల రైతుల, శిస్తురేటుననుసరించి యినాందారులు తీసుకొనునట్లు చట్టము సవరణచేయవలెను. ఈవిషయము సమగ్రముగ చర్చించి, అభిప్రాయము యిచ్చుటకు ప్రత్యేక సమావేశమున్నది. గాన ఈ విషయప్రస్తావన, ఇంతటితోవిరమించుచున్నాననిరి.

## ఆచార్య రంగాగారి ప్రారంభోపన్యాసం

తరువాత కరతాళధ్వనులమధ్య ఆచార్య రంగాగారులేచి సభను ప్రారంభిస్తూ ఆహ్వానసంఘాధ్యక్షులు నాగినేని వెంకయ్యగారి వుపన్యాసం ఎన్నో ప్రమాణాలతో కూడివున్నదని, దానిని గ్రంధస్థం చేయుటవలన రైతులకెంతో మేలుకలిగిస్తుందన్నారు. జమీందారీ వుద్యమాన్నిగూర్చి ముచ్చటిస్తూ "యీ జమీందార్లు యింతప్రబలంగా పెరిగి, రైతులను పీడించుకతింటున్నారంటే బ్రిటిష్‌ప్రభుత్వం యిచ్చిన ధైర్యమని మీరు గమనించాలి.

## నెల్లూరులో రు 150 లు శిస్తు.

"ఈతముక్కలలో ఎకరాకు 50, 60, 70 రూపాయలు శిస్తు. నెల్లూరులో ఎకరాకు 150 రూ. శిస్తు రైతులవద్దనుండి జమీందార్లు గుంజుతుంటే, అమాయకులైన ఆరైతాంగంఎలా తమ్మును రక్షించుకోగలరో మీరే తెలుసుకోవాలి. యిప్పుడు జమీందారీపెత్తనం పోవాలని అందరు ఒప్పుకున్నారంటే 20 సంవత్సరాలనుండి నెల్లూరు వెంకటగిరి మొదలైన ప్రాంతాలు యీసంప్రత్యుతులు చేసిన తీవ్రకృషి కారణమనిగుర్తించుకోవాలి. మనంయిన్ని రోజులనుండి సాగించిన తీవ్రపోరాటాలె యిప్పుడు జమీందారీల రద్దయ్యేందుకు కారణం.

## పరిహారం యివ్వాలనా?

"యీసందర్భంలో జమీందార్లకు నష్టపరిహారం ఏమైనా యివ్వాలన్నా, అలాచెల్లించాల్సివుంటే అది ఎవరు చెల్లించాలి, ఎంత చెల్లించాలిఅనేది ముఖ్య సమస్యఅయివున్నది. 200 సంవత్సరాలుగా జమీందార్ల క్రూరపరిపాలనక్రింద నలిగి నాశనమైపోయిన జమీన్‌రైతులు చెల్లించాలంటేమాత్రం నేను వ్యతిరేకిస్తాను. ఒక్క ఆంధ్రరాష్ట్రంలోమాత్రం జమీందార్లకు సాలుకు 2½ కోట్ల రూపాయలు పోతున్నది. మనరాష్ట్రంలోనే యింత పెద్దమొత్తం పోతుంటే యీ దేశమంతాకలిస్తే ఎంతవుతుందో మీరు తెలుసుకోవాలి. దేశమంతాకలిసి పీక్ష:దరకు ఒక కోటిరూపాయలిచ్చి నీరిజారినుండి తప్పుకోవచ్చును. అయితే పరిహారం అందరు చెల్లించే శిస్తుదారునికి ప్రభుత్వం యిచ్చుకోవాల్సిందే గాని ప్రత్యేకంగా రైతులు యిచ్చుకోలేరని చెప్పారు.

## బాధ్యతకర్తవ్యం

జమీన్‌రైతుల బాధ్యతకర్తవ్యాన్ని గూర్చి చెపుతూ యిలాఅన్నారు. "ఉపవాసాలు చేయాల్సింది మనప్రభుత్వాలే. మనప్రభుత్వాలు చేస్తాయని మనంపూరకుంటే వుపయోగంలేదు. మనం యీ జమీందారీలలోని కష్టాలగూర్చి, ప్రభుత్వ కర్తవ్యాన్నిగూర్చి వారికి

—ఇంకా వున్నది.

దీపావళికి మా పోషకులకు

**దివ్య హారతులు!**

అనాడు మా అభిమానులంతా హాయిగా నుందురుగాక!

ప్రతి వత్సరము యీ మావాంఛ నెరవేరుగాక !!

★

మీకొరకు తెచ్చిన సిలుకులు, చీరెలు, వింతవస్తుల తళతళలు దీపావళి వెలుగుల ముందు చూచి ఆనందింపుడు.

అదే మీ ఆరోగ్యము!!!

మీ ఆత్మీయులు

ఎలిగెంటు స్టోర్సు : నెల్లూరు.

